ప్రభుత్వపాలనలో దాడులను నిరసిస్తూ అసెంబ్లీ వాకౌట్ -ఎమ్మెల్సీచంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీసీఎంజగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నఅరాచకపాలనపై అసెంబ్లీలో వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు. వైస్సార్సీపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను అసెంబ్లీలోకి పోనివ్వకుండా పోలీసులు అడ్డుకోవడంతో పాటు వారి చేతిలో ఉన్న పేపర్లను లాక్కొని చించి వేయడంతో జగన్మోహన్ రెడ్డి గట్టిగా స్పందించి పోలీసులను నిలదీసి హెచ్చరించడంతో అనుమతిచ్చారు. గతనెలన్నరగాఏపీలోహత్యలు,అఘాయిత్యాలు, దౌర్జన్యాలు పతాక స్థాయికిచేరడంతోప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ అసెంబ్లీలో నినాదాలుచేశారు. తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న దాడులకుఅడ్డుకట్టవేయాలంటూనిరసన తెలియజేశారు.అనంతరంఅసెంబ్లీనుంచి వాకౌట్ చేసి బయటికి వచ్చేశారు. రాష్ట్ర ప్రజలకు తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి చేస్తున్నటువంటి ఆదాచకాలపై వివరిస్తూ ఈ నెల 24వ తేదీ ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిలా ్లపార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి పిలుపు ఇచ్చారు

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

మంగళవారం 23, జులై-2024 4 పేజీలు

పెండింగ్‌లోని రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

జిల్లాలోని ఎంపిడీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ ఆనంద్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో పెండింగ్‌లో వున్న రెవెన్యూ సమస్య లను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మం దిరం నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించి పురోగతి చూపించాల న్నారు. ప్రధానంగా కుల ధ్రువీకరణ పత్రాలను క్షేత్రస్థాయిలో విచారించి త్వరగా మంజూరు చేయాలన్నారు. ఏ కారణం లేకుండా సర్టిఫికెట్లను తిరస్కరించవద్దన్నారు. జిల్లాలో రాపూరు, బోగోలు మండలాల్లో ఎక్కువగా రెవెన్యూ సర్టిఫికెట్లు పెండింగ్లో వున్నాయని చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వున్న తహశీల్దార్లను రిలీవ్ చేసే ప్రసక్తే లేదన్నారు. అలాగే మ్యూటేషన్లను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని, ఏవైనా సాంకేతిక సమస్యలుంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, డిఎల్‌పివోలు, ఎంపిడివోలు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి పారిశుధ్య కార్య క్రమాలను పర్యవేక్షించాలన్నారు. కాలువల్లో పూడికతీత, పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయా లన్నారు. పంచాయతీ కార్యదర్శులు డైలీ యాక్షన్ ప్లాన్ రూపొం దించుకొని పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. పైపులైన్లు లీకేజీలు లేకుండా చూడాలని, స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందిం చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎవరైనా పారిశుధ్య పనుల విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆధార్ కార్డు లేని ఎస్టీలకు ఆధార్ ఇప్పించండి : కలెక్టర్ ఆనంద్

జిల్లాలో ఎలాంటి ఆధారాలు లేకుండా ఆధార్‌కార్డులకు నోచుకోని 10వేల మంది ఎస్‌టిలకు ఆధార్‌కార్డులు ఇవ్వడానికి ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ సూచించారు. కొంత మంది ఎస్‌టిలకు ఆధార్ లేనందున వారికి

2

భారీవర్షాలకు అవకాశం..ముందస్తుచర్యలు : కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలోభారీవర్షాలుకురిసేఅవకాశంవున్నందునఅన్ని ముందస్తు చర్యలు చేపట్టేందుకుఅధికార యంత్రాంగంసన్నద్ధంగావుండాలనిజిల్లా కలెక్టరుఆనంద్ పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో రాష్ట్రంలో పలుచోట్ల భారీవర్షాల నేపథ్యంలో జిల్లాలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ముందస్తుచర్యలపై వివిధశాఖలఅధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షం రాకముందు, వచ్చిన తరువాత చేపట్టాల్సిన చర్యలపై పూర్తిగా సన్నద్ధత కావాలన్నారు. ప్రధానంగా ఇరిగేషన్, పంచాయతీ, రెవెన్యూ, విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువుల స్థితిగతులను పరిశీలించి అవసరమైన చోట చెరువుకట్టల మరమ్మతులు చేపట్టాలన్నారు.రెవెన్యూ,పంచాయతీశాఖలఅధికారులు పూర్తిస్థాయిలోసిద్ధంగా ఉండాలన్నారు. వర్షాల వల్ల ఎటువంటి ఇబ్బందులు వచ్చినా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలోజాయింట్ కలెక్టర్ సేదుమాధవన్, డిఆర్‌వో లవన్న,డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, ఇరిగేషన్, విద్యుత్, సోమశిలఎస్ఇలు కృష్ణమోహన్, విజయన్, వెంకటరమణారెడ్డి, జడ్పీ సిఇవో కన్నమనాయుడు, ఉద్యానవనశాఖాధికారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే ప్రాంతంలో మహిళలకు రక్షణ కలెక్టర్ ఆనంద్

17

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్ :పనిచేసే ప్రదేశంలో మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తూ వారి గౌరవాన్ని కాపాడేందుకు తీసుకోవల్సిన చర్యలపై అవగాహన కలిగించేందుకు తయారుచేసిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగికంగా జరిగే దాడులను నిరోధించేందుకు ప్రతి కార్యాలయంలో కమిటీలు ఏర్పాటు చేయవలసినదిగాను, సదరు కమిటీలలో సీనియర్ మహిళా ఉద్యోగితోపాటు ఎన్‌జీఓ ఉండేట్లుగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. పని ప్రదేశంలో మహిళలపై లైంగిక హింస వేధింపుల నివారణ చట్టాన్ని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ విషయమై మహిళా ఉద్యోగులందరికీ సంపూర్ణ అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్‌ఓ లవన్న, ఐసిడి యస్ పిడి హేనసుజన్, డియంహెచ్‌ఓ పెంచలయ్య తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు, కందుకూరు పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాసవి గ్రంథాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కు అభినందన సభ నిర్వహించి, జీడిపప్పు మాలతో, గజమాలతో ఘనంగా సన్మానించి, నిలువెత్తు చిత్రపటాన్ని అందజేశారు. అంతకుముందు పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అమరజీవి విగ్రహం వద్ద నుంచి కాకుమాని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటూరి నాగేశ్వరరావు తరగతి మిత్రులందరూ కలసి ప్రత్యేకంగా అలంకరించిన రథం లో గాంధీ విగ్రహం వరకు తాళ్లతోటి లాగి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వేద పండితులు పూర్ణకుంభంతో, చిన్నారుల కోలాట నృత్యాలతో ర్యాలీగా గ్రంథాలయం వద్దకు చేరుకున్నారు. వినాయకుని గుడిలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాకుమాని ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో.. శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు. పట్టణంలో శాంతి భద్రతలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తానని తెలిపారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సహించబోనని హెచ్చరించారు. కందుకూరు మున్సిపాలిటీని మున్సిపల్ మంత్రి నారాయణ సహాయ సహకారంతో మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని, త్వరలో కందుకూరు మున్సిపాలిటీకి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్యవైశ్యులు,తన ఆర్యవైశ్య మిత్రులు కష్టపడి తమ గెలుపులో భాగస్వాములయ్యారని వారికి తాను ఎప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. నియోజకవర్గంలో ఏ వ్యక్తికి సమస్య వచ్చినా ఆ సమస్య తనదిగానే పరిగణించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని అన్నారు. జగన్మోహన్ రెడ్డి తన జీవితంలో ముఖ్యమంత్రి కాలేరని అన్నారు. అమరావతి దేశంలోనే అత్యున్నతమైన రాజధానిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీర్చిదిద్దుతారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, మురారిశెట్టి సుధీర్, కొత్తూరు సుధాకర్,డాక్టర్ తన్నీరు మల్లికార్జున,తాత లక్ష్మీనారాయణ, చక్కా వెంకట కేశవరావు,కోట వెంకట నరసింహం,మురారిశెట్టి వెంకటసుబ్బారావు, బొగ్గవరపు నరసింహం,చీదేళ్ళ పిచ్చయ్య, కోట కిషోర్, బొగ్గవరపు సత్యం, రవ్వా శ్రీనివాసులు,బీసా వాణి తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

పెండింగ్‌లోని రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నుండి ఏవిధమైన లబ్ది అందడం లేదని, కనుక ఆధార్ కార్డుల జారీపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. సచివాలయాలకు వారిని తీసుకొచ్చి ఆధార్ కోసం దరఖాస్తులు చేయించాలని సూచించారు.

నేటి నుంచి ఆధార్ ప్రత్యేక క్యాంపులు

ఈనెల 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జిల్లాలో ఆధార్ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ చెప్పారు. ఆధార్ క్యాంపులను క్షేత్రస్థాయిలో బాగా ప్రచారం చేయాలని ఎంపిడివోలకు సూచించారు. అలాగే చిన్నపిల్లలకు నూతన ఆధార్ కార్డుల జారీ, 5 నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సుగల వారికి ఆధార్ బయోమెట్రిక్, 18ఏళ్ల వయస్సు పైబడిన వారి ఆధార్ అప్డేషన్‌ను విరివిరిగా చేపట్టి ఆధార్ సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న ప్రత్యేక క్యాంపులను అందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్ఓ లవన్న, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డి ఎం అండ్ హెచ్ ఓ పెంచలయ్య, డి ఆర్ డి ఎ పి డి సాంబశివారెడ్డి, ఐ సి డి ఎస్ పిడి హేనా సుజన్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పరిమళ, అడిషనల్ కమిషనర్ శర్మద, డీఈవో రామారావు, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు బాలికల పాఠశాలలో శిక్ష సప్తహ కార్యక్రమాన్ని ప్రారంభించిన సబ్ కలెక్టర్-విద్యాధరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : జాతీయ విద్యా విధానంలో భాగంగా ఈనెల 22 నుండి 28 వరకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని పాఠశాలల్లో శిక్ష సప్తహ కార్యక్రమాలు జరగనున్నాయి. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీమతి జి విద్యాధరి ప్రారంభోత్సవం చేశారు విద్యార్థులు తయారుచేసిన టిఎల్ఎం ను సబ్జెక్టుల వారీగా పరిశీలించారు. విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ప్రతిరోజు రోజు ఒక కార్యక్రమం అన్ని పాఠశాలల్లో నిర్వహించబడతాయని ఉప విద్యాశాఖ అధికారి ప్రసాదరావు అన్నారు. విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీయటానికి ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని మండల విద్యాశాఖ అధికారి కూనం సుబ్బారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి టీచ్ టూల్ కార్యక్రమానికి వచ్చిన ఉపాధ్యాయులు మాస్టర్ ట్రైనీలు టీచర్లు ఈ కార్యక్రమాన్ని తిలకించారు. కందుకూరు బాలురు పాఠశాల కెజీబీవీ మోడల్ స్కూల్ విద్యార్థులు వారి యొక్క టి యల్ యం ప్రదర్శించారు విద్యార్థులు టీఎల్ఎం తయారు చేయడంలో ఎంతో నైపుణ్యాన్ని ప్రదర్శించారని ఇలాంటి ప్రదర్శనలు మిగిలిన విద్యార్థులకు మార్గదర్శకం అవుతాయని తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ద్వారక రాణి మరియు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని పార్వతి ఇతర ఉపాధ్యాయినిలు ఈ కార్యక్రమాన్ని ఎంతో క్రమశిక్షణతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిసి. రవితేజ, ప్రతిభ ,రమణారెడ్డి అమూల్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ :ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం:ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వలేటి వారిపాలెం మండలం బొంతవారిపాలెం గ్రామం వద్ద 167 బి జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొట్టాయి ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరొకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. వివరాల్లోకెళితే వలేటివారిపాలెం మండలం బంగారక్క పాలెం గ్రామ కాపురస్తుడు కందుకూరులో పని ముగించుకొని స్వగ్రామానికి వస్తున్నాడు ఇదే క్రమంలో బొంతవారిపాలెం గ్రామంలో బేల్దారి పనులు ముగించుకొని కందుకూరు వైపు వస్తున్న చెర్లోపాలెం గ్రామస్తుడు ఒక్కసారిగా హైవే మీదకు రావడంతో ఎదురుగా వచ్చిన మోటార్ సైకిల్ ఒకసారిగా ఢీకొన్నాయి. తీవ్ర గాయాలైన వారిని 108 వాహనంలో కందుకూరి ఏరియా వైద్యశాలకు తరలించారు .

నెల్లూరు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ మాతృ శాఖకు సరెండర్



విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థలో గత కొన్నేళ్లుగా తిష్ట వేసి అవినీతి ఆరోపణలు మూటగట్టుకున్న హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ పై వేటుపడింది. ఆయన సేవలు ఇక చాలు.. అంటూ ఆయనను మాతృ శాఖ అయిన వైద్య ఆరోగ్య శాఖకు సరెండర్ చేయాలని ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 16న ఈ ఉత్తర్వులు జారీ కాగా 22వ తేదీ వరకు వెలుగు చూడకుండా తొక్కి ఉంచారు. ఎట్టకేలకు ఉత్తర్వులు వెలువడడంతో కార్పొరేషన్ అధికారులు ఆయనను మాతృ శాఖ అయిన వైద్య ఆరోగ్యశాఖకు సాగనంపేందుకు రంగం సిద్ధం చేశారు.

ఆద్యంతం వివాదాలే :

నెల్లూరు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ గా వెంకటరమణ గత కొన్నేళ్లుగా నెల్లూరు కార్పొరేషన్ లోనే తిష్టవేసి ఉన్నారు. ఈ నేపథ్యంలో గత ఏడాది మార్చిలో వెంకటరమణయ్య నగరంలోని మురళీకృష్ణ 70 రెస్టారెంట్ పై దాడులు నిర్వహించారు. రెస్టారెంట్లో కుళ్లిపోయిన మాంసం, గడువు దాటిపోయిన ఐస్ క్రీములు ఇతర తినుబండారాలు ఉన్నాయంటూ ప్రకటన చేశారు.

అంతేకాక దీనిపై తనకు ఉన్న పెయిడ్ మీడియా తో వార్తలు రాయించారు. తనకు సంబంధం లేని విధుల్లో జోక్యం చేసుకొని తమ రెస్టారెంట్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీశారంటూ హోటల్ మేనేజ్మెంట్ అప్పట్లో ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. ఈ వ్యవహారం అప్పట్లో సంచలనం సృష్టించింది. దీనిపై అప్పటి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. గతేడాది జూన్ నెలలో రెండుసార్లు ఆయనను విచారణకు హాజరు కావాలని ఆదేశించిన నిర్లక్ష్యంగా గైర్హాజరయ్యారు. దాంతో మరోసారి విచారణకు రావాలని కోరడంతో అప్పుడు కూడా ఆయన విచారణకు హాజరు కాలేదు. వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్ ఈ ఫిర్యాదు పై విచారణ నిర్వహించారు. మురళీకృష్ణ హోటల్ పై దాడి నిర్వహించిన శానిటరీ ఇన్స్పెక్టర్లు, సిబ్బందిని విచారించి నివేదిక సిద్ధం చేశారు. సుమారు ఏడాది కాలం పాటు ఈ వ్యవహారంలో విచారణ కొనసాగింది. మొత్తం మీద హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ తనకు సంబంధం లేని విధుల్లో జోక్యం చేసుకొని హోటళ్లపై దాడులు చేయడం ద్వారా పేరు పొందిన హోటళ్ళ బ్రాండ్ ఇమేజ్ను దెబ్బతీసినట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. దాంతో ఎంహెచ్వో వెంకటరమణ వ్యవహారం పై సుదీర్ఘమైన నివేదిక ఇవ్వడంతో ప్రభుత్వం ఆయనను మాతృ శాఖకు సరెండర్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. నేడో రేపో ఆయనను మాతృశాఖకు పంపిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం ఉంది.

వాహనాలను తనిఖీలు చేసిన ఎస్ఐ మాల్యాద్రి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని నాల్గు కూడలి సెంటర్ మద్దుల మ డుగు వద్ద సోమవారం సాయంత్రం రాపూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మాల్యాద్రి, సిబ్బందితో కలిసి వాహ న తనిఖీలు చెసారు.ప్రభుత్వ నిషేధి త సామాగ్రి వున్న వాహనాన్ని సీజ్ చెసి అరెస్టు చెసి కెసులు నమోదు చెయడం జరుగుతుందని వాహన దారులకు, డ్రైవర్లకుతెలియజేసారు.

పోలీసుల నుంచి తృటిలో తప్పించుకున్నమేయర్ భర్త జయవర్ధన్

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:నెల్లూరు నగర పాలక సంస్థలో సంచలనం కలిగించిన కమిషనర్ల ఫోర్జరీ కేసుకు సంబంధించి నిందితుడిగా ఉన్న మేయర్ భర్త పొట్లూరి జయవర్ధన్ చెన్నైలోని జాగ్ హోటల్ లో పోలీసులవల నుంచితృటిలోతప్పించుకున్నట్లుసమాచారం.ఈ కేసులో మొత్తం ఏడు మంది నిందితులుగాఉన్నారు. ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న జయవర్ధన్ ను అరెస్ట్ చేసేందుకు నెల్లూరు నుంచి పోలీసు బృందాలు చెన్నైకి చేరుకున్నాయి. చెన్నై పోలీసులతో కలిసి స్థానిక జాగ్ హోటల్లో జయవర్ధన్ ఉన్నట్లు వారు నిర్ధారించుకున్నారు. అందుకు సంబంధించి పక్కా సమాచారంతోపాటుజయవర్ధన్ హోటల్లో ఉన్నట్లు ఫోటోలను కూడా పోలీసు నిఘా వర్గాలు తెప్పించుకొని రూఢీచేసుకున్నారు.ఇక ఆయన్ని అరెస్టు చేసి నెల్లూరు తీసుకుని వచ్చేందుకు పోలీసు బలగాలు పక్కా వ్యూహాన్ని అమలు పరుస్తున్న నేపథ్యంలో మేయర్ భర్త జయవర్ధన్ అక్కడి నుంచి తృటిలో తప్పించు కున్నారు. జయవర్ధన్ తో పాటు ప్రధాన అనుచరుడు శివకృష్ణ ను అరెస్టు చేసేందుకు పోలీసు బలగాలు విస్తృతంగా గాలింపు చేస్తు న్నాయి. జాగ్ హోటల్ నుంచి తప్పించుకున్న జయవర్ధన్ చెన్నై పరిసర ప్రాంతాల్లోనే ఉన్నట్లు నెల్లూరు పోలీసు బృందాలు అనుమానిస్తున్నాయి. కొంతమంది ఆయనకు సహాయం చేస్తున్నట్లు కూడా వారు గుర్తించారు. పోలీసులు కూడా అందుకు అనుగుణంగా పక్కా వ్యూహంతో విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. జయవర్ధన్ ను నేడో రేపో అరెస్టు చేసి నెల్లూరుకు తీసుకుని వచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే మొత్తం ఏడుమందినిఅరెస్టు చేసికోర్టుకుహాజరుపరచనున్నారు.

స్పందన కార్యక్రమానికి 5 అర్జీలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి ఐదు అర్జీలు వచ్చాయి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించిన కమిషనర్ సంబంధిత మున్సిపల్ అధికారులు విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు అదే సందర్భంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయండి సీఎంను కోరిన జేవివి

విశాలాంధ్ర -ఉదయగిరి : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని జన విజ్ఞాన వేదిక నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ దస్తగిరి అహ్మద్ కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి మెట్ట ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యపై వినతి పత్రం అందజేశామన్నారు. ఈ మెట్ట ప్రాంత పరిసరాలలో ఎక్కువమంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని వారికే డయాలసిస్ చేసుకోవాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. దీనికి ఎక్కువ ఖర్చు శ్రమతో కూడుకున్న విషయం ఒకవేళ డయాలసిస్ చేయాలంటే బెడ్లు కూడా ఖాళీగా ఉండవు దానితో కిడ్నీ వ్యాధిగ్రస్తులందరూ చాలా అవస్థల పాలవుతు బాధపడుతున్నారు. వాళ్ళ బాధలను తీర్చాలంటే ఉదయగిరిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి ని కోరేమన్నారు. దీనిపైన స్థానిక ప్రజాప్రతినిధులు కూడా చొరవ తీసుకొని డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు దిశగా అడుగులు వేసి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ డయాలసిస్ కేంద్రం ఏర్పాటు అనేది ఇక్కడి ప్రజల చిరకాల వాంఛని అని తెలిపారు.

విద్యార్ధులకు స్టేషనరి సామగ్రి పంపిణి

విశాలాంధ్ర – రాపూరు : మండలంలోని కోటూరు పాడు గ్రామం లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమి క పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం శ్రీజ పాల కేంద్రం ప్రోత్సాహంతో స్థానిక గుమ్మా వేంకటేశ్వర్లు తన సొంత నిధులతో నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్,స్టైషనరి సామగ్రిని అందించారు. ఉపాధ్యా యులు కె.వెంకటేశ్వర్లు, బి.వేంకటెశ్వర్లు, భూపతి, శివ, గుమ్మా అశోక్, గుమ్మా సంతోష్, గుమ్మా తరుణ్, స్నేహితులు, గ్రామస్తులతో కలసి అందించారు.

గ్రీవెన్స్‌పై కలెక్టర్ లైవ్ కాన్ఫరెన్స్‌లో ఎంపిడిఓ, అధికారయంత్రాంగం

విశాలాంధ్ర – రాపూరు : ప్రజా సమస్యల ప్రజా వేదికపై జిల్లాకలెక్టర్ లైవ్ కాన్ఫరెన్స్ లో రాపూరు మండలాభి వృద్ధి అధికారి గంగయ్య,మండల అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ గంగయ్య తెలియజెస్తూ సోమవారం (గ్రీ వెన్స్ డె)ప్రజా సమస్యలు పరిష్కార వెదికపై జిల్లా కలెక్టర్ లైవ్ కాన్ఫరెన్స్ నిర్వాహించారని.మండలం నుంచి నెల్లూరు కలెక్టర్ గ్రీవెన్స్‌కి వినతి చేసుకోనె వారితో లైవ్‌లో ఎంపిడిఓ, ఎంఆర్ఓలతో ప్రత్యక్షంగా వారి సమస్యలను లైవ్ ద్వారా వారితో మాట్లాడడం జరుగె విదంగా ఏర్పాటు చేశారు. రాపూరులో గ్రీవెన్స్‌లో ఎవ్వరు వినతి పత్రాలు అందజేయలేదని, ఎంపిడిఓ గంగయ్య తెలియజేశారు.

నీటిని కాపాడండి జీవితాన్ని రక్షించుకోండి

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని కోడూరులోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో సోమవారం శిక్షాసప్తాహ్ కార్యక్రమం నిర్వహించారు.బాలికల నినాదాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ మాట్లాడుతూ నీటి కొరత నివారించేందుకు వర్షపు నీటిని ఇంకుడు గుంటల ద్వారా జాగ్రత్తపరచాలని అదేవిధంగానీటిని పొదుపుగా వాడుకోవాలనిసూచించారు.కళాశాల సైన్స్ అధ్యాపకురాలు వెంకటేశ్వరి మాట్లాడుతూ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ద్వార సేవ్ వాటర్ సేవ్ లైఫ్ నినాదంతో సమాజంలో మార్పులు తెచ్చేందుకు యువత ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు ప్రేమావతి కళాశాల బాలికలు పాల్గొన్నారు.

కౌలు రైతులకు కార్డులు ఎంతో ప్రయోజనం : ఏవో అబ్రహం లింకన్

విశాలాంధ్ర-లింగసముద్రం : కౌలు రైతులకు ధ్రువీకరణ పత్రాలు ఎంతో ప్రయోజనాన్ని అందిస్తాయని మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్రహం లింకన్ అన్నారు సోమవారం మండల పరిధి లోని మొగిలిచర్ల గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో కౌలు రైతులతో ఆయన ధ్రువీకరణ పత్రాల అంశంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్డుల వలన రైతులు పంట పరిహారం రాయతీపై విత్తనాలు ఇతర ప్రయోజనాలు ఎరువులు పొందుతారని అందువలన కవులు రైతులు ధ్రువీకరణ పత్రాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు దీపా రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రిని కలిసిన స్వచ్ఛంద సేవ సంస్థల అధ్యక్షులు

విశాలాంధ్ర-ఉదయగిరి : ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ వీరాంజనేయ స్వామిని మర్యాదపూర్వకంగా సోమవారం అమ రావతిలోని ఆయన కార్యాలయంలో కలిశారు.స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న దాడుల వివరించామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్‌లో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. అన్ని రంగాల్లో ఎస్సీ ఎస్టీలకు జరుగుతున్న అన్యాయాన్ని మంత్రికి వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు పివి రమణయ్య, మామిడిపల్లి బాల గంగాధర్ తిలక్ రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థల స్టేట సలహాదారు, డైరెక్టర్ పి,ప్రకాష్ ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాదారణ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర -రాపూరు :మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈనెల 27 వ తేది శనివారం మధ్యాహ్నం 2 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం జరుగునని మండల అభివృద్ధి అధికారి గంగ య్య తెలియజెసారు.ఈ సందర్భం గా గంగయ్య తెలియజెస్తూ ఈ నెల 24 వ తేది జరగవలసిన సర్వసభ్య సమావేశం ఈ నెల 27 వ తేదికి వా యిదా పడిందన్నారు.ప్రభుత్వం ఈనెల 22వ తేది నుండి 26 వరకు ఆంధ్రప్రదేశ్ శాసన సభ,శాసనమండలి సమావేశాలు నిర్వహిస్తున్నందున వాయిదా వేశామన్నారు.

శాంతిభద్రతలపై జగన్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదం - గోచిపాతల మోషే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు లేవని పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే వ్యాఖ్యానించారు. 2019 మే నెల 30వ తేదీ నుండి 2024 జూన్ 11వ తేదీ వరకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, మహిళలపై అత్యాచారాలు, వీటన్నిటికీ మించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రౌడీమూకలు చేసిన అరాచకాలు గురించి మాట్లాడితే ప్రజలు నమ్ముతారేమో కానీ చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో శాంతిభద్రతలు లేవని మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరని జగన్ మోహన్ రెడ్డిని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తరిమి కొడతారని మోషే ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఆడబిడ్డలకు రక్షణ కరువై భయభ్రాంతులకు గురవుతున్నా ఏనాడు పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించని మీరు శాంతి భద్రతలు గురించి మాట్లాడటం వింటుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మోషే ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019 - 2024 మధ్యకాలంలో ప్రజాస్వామ్యాన్ని కూనిచేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన 40 రోజుల్లో రాష్ట్రంలో ఏమూలన అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే స్పం దించి బాధితుల కుటుంబాలకు అండగా నిలవడమే కాకుండా బాధ్యు లను శిక్షించే విధంగా చర్యలు తీసుకున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితకు మోషే అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఏర్పాటైయిన ప్రభు త్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, హెూంశాఖా వంగలపూడి అనిత సారధ్యంలో శాంతిభద్రతలకు కొదువలేదని ప్రజలు మాట్లాడుకుంటుంటే వినటానికి మనసుకురాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నా రని మోషే ఆరోపించారు.రాష్ట్రంలోని ప్రజలను తప్పుదోవ పట్టించే విధానాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడనాడి ఎన్డీఏ కూటమి ఆధ్వ ర్యంలో ఏర్పాటైన ప్రభుత్వానికి సహకరిస్తే ప్రజలు మిమ్మల్ని క్షమిస్తారని లేనిపక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, జగన్ మోహన్ రెడ్డికి రాజకీయంగా సమాధికట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని మోషే మండిపడ్డారు.

బస్సు ఏర్పాటుపై మంత్రి ఆనంకు కృతజ్ఞతలు

15

విశాలాంధ్ర -మర్రిపాడు : మండలంలోని నందవరం మోడల్ స్కూల్ మర్రిపాడు జూనియర్ కాలేజ్ లకు వెళ్లే చుంచులూరు, పడమటి నాయుడు పల్లి పంచాయతీలకు చెందిన విద్యార్థులకు మంత్రి ఆనం చొరవతో బస్సు సౌకర్యాన్ని సోమవారం నుండి ఏర్పాటు చేశారు.దీంతో విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.మొదటి రోజు విద్యార్థులు కేరింతలతో థాంక్యూ ఆనం సార్ అంటూ బస్సు ఎక్కారు. ఈ బస్సు ఏర్పాటుకు సహకారాన్ని అందించిన మంత్రి ఆనంకు, సాహెూ ఫౌండేషన్ వారికి,ఆర్టీసీ ఉన్నతాధికారులకు,తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గ్రామసభల సమాచారం ముందుగా తెల్పని అధికారులు

విశాలాంధ్ర-ముత్తుకూరు :మండలంలోని చింతోపు గ్రామపంచాయతీలో జరిగే గ్రామసభల సమాచారం ముందుగా స్థానిక ప్రజలకు తెలియజేయడం లేదని టిడిపి నేత పైనంకోటేశ్వరరావు అధికారులను ప్రశ్నించారు.సోమవారం గ్రామ పారిశుధ్యం పై జరిగిన సమావేశం అప్పటికప్పుడు దండోరా వేసి సభ నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ నెల 4న గ్రామంలో నిర్వహించాల్సిన గ్రామసభ మంగల దొరువు సచివాలయంలో నిర్వహించారని తెలిపారుసచివాలయంలో నిర్వహించారని తెలిపారు. ఆ సమాచారం కూడా ముందుగా తెలపలేదని చెప్పారు, చింతోపు గ్రామంలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని సైడ్ కాలువలు పూర్తిగా దుర్గంధంతో నిండిపోయి వర్షాకాలంలో రోడ్లపైకి మురికినీళ్లు రావడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామ సమస్యలను ప్రస్తావించేందుకు వీలు లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. సమస్యలు ప్రస్తావించని వ్యక్తులు పంచాయతీలో అనధికార పెత్తనం తో చక్రం తిప్పుతున్నా రన్నారు. గ్రామసభలు ముందుగా తెలుపని విషయమై పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి విజయదుర్గను ప్రశ్నించినప్పటికీ తగిన సమాచారం చెప్పలేదన్నారు. ఈ విషయం తాను ఎంపీడీవో దృష్టికి తెచ్చినట్లు కోటేశ్వరరావు తెలిపారు.

ఘనంగా చెన్న కేశవస్వామి గరుడసేవ మహోత్సవం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు 12వ డివిజన్ చింతారెడ్డిపాళెం లోని శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామిఆలయంలో స్వామి వారిగరుడమహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. మూడురోజులపాటూ ఆలయంలోవార్షిక బ్రహ్మోత్సవాలు జరిగాయి. మొదటి రోజు గ్రామ దేవత సోమాలమ్మకు పొంగళ్ల నైవేద్య కార్యక్రమం,ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహిం చారు. రెండవ రోజుమత సామరస్యానికి ప్రతీకగానిలిచే మస్తాన్వలీ ఉరుసు ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో చేపట్టారు. ఇక ప్రధాన ఘట్టం శ్రీ చెన్న కేశవ స్వామివారి గరుడ మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉభయ దేవేరులతో కలిసి గరుడవాహనంపై అందంగా అలంకరింపబడ్డ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి ఉత్సవాన్ని భక్తులు గ్రామంలో ఊరేగించారు. ఆలయ కమిటి నిర్వాహకులు వల్లం అశోక్ భక్తబృందం నిర్వహించినగరుడ ఉత్సవంలో జిల్లాపరిషత్ ఛైర్ పర్సన్ ఆనంఅరుణమ్మ వైసీపినేత ఆనం విజయకుమార్ రెడ్డి, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూడా పూజలు నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ప్రభుత్వ కార్యాలయాల్లో ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలు అందజేత

విశాలాంధ్ర-మర్రిపాడు : మండ లంలోని ప్రభుత్వ కార్యాలయాలు తహసీల్దార్, మండల ప్రజా పరి షత్ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్ర పటాలను సోమ వారం ఆత్మకూరు జనసేన పార్టీఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ అధికారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉప ఇంచార్జ్ డబ్బు కొట్టు నాగరాజు యాదవ్, మండల ఉపాధ్యక్షులు హజరత్, యూత్ అధ్యక్షులు నాగేష్, భాను, సురేంద్ర, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు శాస్త్రీయంగా పోగాకు నారు పంపకంపై శిక్షణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డా. జి. ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో పొగాకు రైతులకు శాస్త్రీయ పరంగా నాణ్యమైన పొగాకు నారు పెంపకం పై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నారుమడి కట్టే స్థలము ప్రతి సంవత్సరం మార్చడం వలన వివిధ రకాల వ్యాధులు, క్రిములు, కలుపు మొక్కలు మరియు వంగడాల కల్తీని చాలా వరకు నివారించవచ్చునని, ఒకసారి నారుమడిని కట్టిన నేలను 'రాబింగ్' (మడిపై వరి ఊకను పరిచి కాల్చుట) పద్ధతి ద్వారా శుద్ధి చేయాలన్నారు. దీనివలన నేలనుండి సంక్రమించే కొన్నివ్యాధులు, కలుపు మొక్కల విత్తనములు, క్రిములు, శిలీంద్రాలు నశిస్తాయని తెలిపారు. జనుము కాని పిల్లిపెసర కాని 6-7 వారాలు పెరగనిచ్చి భూమిలో కలియ దున్నటము మంచిదని, 1.20 మీ. వెడల్పు, 10 మీ. పొడవు ఉండేటట్లు మడులను తయారు చేయాలన్నారు. మడికి, మడికి మధ్య 50 సెం. మీ వెడల్పు గల కాలువలను ఏర్పరచాలని, నారుమడి, కాలువ కంటే 15 సెం. మీ ఎత్తులో ఉండాలని సూచించారు. విత్తుటకు ముందు 10 చ. మీ మడికి 100 గ్రా అమ్మోనియం సల్ఫేట్, 300 గ్రా సూపర్ పాస్ఫేట్, 50 గ్రా పొటాషియం సల్ఫేట్, 100 గ్రా డోలమైటు ఎరువులను వేసుకోవాలని తెలిపారు. అలాగే 40 గ్రాముల ఫెన్వలరేట్ పొడి మందును ఒక్కో బెడ్డు కు చల్లుకోవాలని తెలిపారు. హెక్టారుకు 4.0 - 5.0 కేజీలు లేదా 10 చ.మీ మడికి 4.0 - 5.0 గ్రాముల విత్తనములు సరిపోతాయి. ఇంతకు మించితే నారు అధిక సాంద్రత వల్ల నాణ్యత తగ్గటమే కాక మాగుడు తెగులు సోకే ప్రమాదముంది. పిమ్మట విత్తనములను ఇసుకతో కలిపి విత్తి, గుబురైన చివర్లు గల చీపురుతో

చాళ్ళను మూసివేయాలి. దీని వల్ల 0.25 సెం. మీ. లోతులో విత్తనాలు పడి మొలకెత్తుటకు అనుకూలంగా ఉంటుంది, విత్తనము వేసి చాళ్లను మూసిన తర్వాత మడిపై 20-30 సె0. మీ. వ్యాసము కలిగిన సిమెంటు పైపును దొర్లించి మడిని గట్టిపరచాలి, నారుకు మూడు వారాల వయస్సు వచ్చేసరికి పైన కప్పిన వరిగడ్డి/సరివి రెమ్మలను పలుచన చేసి, మరుసటి వారంలో పూర్తిగా తీసివేయాలిమడి ఒత్తుగా ఉన్న ప్రదేశాలలో పలుచన చేసి, వాటిని వేరేచోట నాటాలి. ఈ ప్రక్రియ, నారు వయస్సు 3 వారాలున్నపుడే చేయాలని తెలిపారు. మొలకెత్తిన తరువాత 10 చ.మీ. మడికి వారానికి ఒకసారి 25 గ్రా అమ్మోనియం సల్ఫేట్ ం 25 గ్రా పొటాషియం సల్ఫేట్ మొదటి 2 వారాలు తర్వాత వారం నుండి 50 గ్రా అమ్మోనియం సల్ఫేట్ ం 25 గ్రా పొటాషియం సల్ఫేట్ ప్రతి వారానికి 10 చ.మీ. మడికి వేయాలని సూచించారు. రెండు కిలోల ట్రైకోడెర్మా విరిడి జీవ శిలీంద్ర నాశినిని 90 కిలోలు పశువుల ఎరువు మరియు 10 కిలోల వేపగింజల పిండితో కలిపి, పాలిథీన్ కాగితంతో కప్పి 3 రోజుల కొకసారి నీరు చల్లుతూ, 15 రోజుల తర్వాత ఒక ఎకరా పొలంలో విత్తే ముందు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమలో శాస్త్రవేత్తలు డా.వెంకటేష్, డా.జ్యోతి, డా. శ్రీరంగ, మాయాంక్, వివేక్, డా.నీహారిక పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన రొట్టెల పండుగ - యస్పి జి కృష్ణకాంత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరునగరంలోనిబారాషాహీద్ దర్గా,స్వర్ణాలచెరువులో అట్టహాసంగాజరిగినరొట్టెలపండుగ బందోబస్తోనెల్లూరుపోలీసుల సేవలు అమోఘం. 5రోజులు పాటు జరిగిన రొట్టెలపండుగ నిఘానీడలో అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ ఎలాంటి చిన్నపాటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 2000మందితో బందోబస్త్ విజయవంతంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. జిల్లాయస్పిముందు చూపుతో లక్షల మంది భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటుచేసినకమాండ్కంట్రోల్ రూమ్కు అనుసంధానం చేసిన డ్రోన్,సీసీ పుటేజిల ద్వారా బందోబస్తునుఅనుక్షణం పరిశీలిస్తూ, రద్దీకిఅనుగుణంగాసిబ్బందికి సూచనలుచేసిన జిల్లా యస్పి. షిఫ్ట్ లకు అతీతంగా ఐదు రోజులు 24×7 బేసిస్‌లో సేవలుఅందించిననెల్లూరు పోలీసులు.ప్రధాన దర్గా క్యూ లైన్లు, ఘాట్ ఏరియా, బోటింగ్ పాయింట్, పార్కింగ్ ట్రాఫిక్ పాయింట్‌లను సమన్వయ పరుస్తూ, అన్ని సెక్టార్‌లలోని భక్తుల తాకిడిని పద్ధతి ప్రకారం నియంత్రణలో ఉంచుతూ సమర్ధవంతంగా బందో బస్తు నిర్వహణ. మానవతా దృక్పదంతో విధులునిర్వహించి 472మంది తప్పిపోయిన చిన్నారు లను తల్లిదండ్రుల వద్దకు చేర్చదాంతో పాటువృద్ధులకు, దివ్యాంగులకు దర్గాదర్శనం, రొట్టెల మార్పిడికి అన్ని విధాల సహకరిస్తూ వారికీ దర్శనాలు సజావుగా జరిగేటట్లు సేవలు నెల్లూరు పోలీసులు అందించారు.

కోట్ల విలువచేసే ప్రభుత్వ భూముల ఆక్రమణపై కలెక్టర్ చర్యలు చేపట్టాలి-గద్దెల మునయ్య

విశాలాంధ్ర - రాపూరు : కోట్ల రూపాయల విలువ చెసె ప్రభుత్వ భూముల దురాక్రమణపై కలెక్టర్ చర్యలు చెపట్టాలని రాపూరు పట్టణంలో ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక వ్యవస్థా పక అధ్యక్షులు గద్దెల మునెయ్య విలేకరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దెల మాటా డుతూ రాపూరు నుండి నెల్లూరు. గూడూరు. వెంకటగిరికి వెళ్ళు రోడ్డు మార్గం నాల్గు కూడలి సెంటర్ మద్దెల మడుగు సెంటర్ దగ్గరలో రాపూరు గ్రామ రెవెన్యూసర్వేనెంబర్220-ఏలో 1.14 ఎకరాలు మద్దెలమడుగు వాగు పరంబోకు ప్రభుత్వభూమి మరియు సర్వేనెంబర్.220-బిలో.0-37సెంట్లు రోడ్డు పరంబోకు ప్రభుత్వ భూమిగా రెవెన్యూ రికార్డు నందు నమోదు కాబడినున్నది కానీ రియల్ ఎస్టేట్దా ర్లు ఆభూమి లో కూడా ప్లాట్లు వేసి పక్కా సెటిల్మెంట్లు నెంబర్లను నమోదు చేసి తప్పుడు రిజిస్ట్రేషన్ చేస్తూ కోట్లాది రూపాయల ప్రభుత్వ భూ ములను కబ్జా చేస్తున్నారు దీని వెనుక ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగస్తులుగా పనిచేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు కాబట్టి వీరిని విచారించి వెంటనె సంబంధిత శాఖల నుండి సస్పెండ్ చేయాలి. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు నిమ్మకునిరేత్తినట్లు వ్యవహ రిస్తూ భూకబ్జా దారులకు తమదైన శైలిలో సహాయ సహకారాలు అంది స్తున్నారు దీనిపైన జిల్లా కలెక్టర్ వెం టనే స్పందించి కోట్లాది విలువ చేస్తున్న ప్రభుత్వ భూములను భూకబ్జాదాలనుండి పరిరక్షణ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన చేపడతామని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఇన్చార్జి ఎస్కే రఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందించే అర్జీల పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజల నుండి వచ్చిన సమస్యలపై అధికారులు స్పందించి పరిష్కరించాలని చెప్పారు. వికలాంగులు, వృద్ధుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అర్జీలను పరిశీలించి వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్ఓ లవన్న, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. సాంబశివారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, డిటిసి చందర్, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్లో పిహెచ్‌పి , ఆర్ఎంపిల సేవలు అభినందనీయం: దాసరి రాజేంద్రప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమావేశ మందిరము నందు ఆదివారంజరిగినకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ మెంబర్ దాసరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల ప్రాథమిక వైద్య సేవలు ఎంతో అభినందనీయమనికొనియాడారు. ఈనెల 17వ తారీకు నుంచి 21వ తారీకు వరకు జరిగిన బారాషాహిద్ దర్గా రొట్టెల పండగ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్యశిబిరంలో వాలంటీర్లుగా ప్రాథమిక వైద్య సేవలు అందించిన కమ్యూనిటీపారామెడిక్స్అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్అసోసియే షన్,రూరల్మెడికల్ ప్రాక్టీషనర్ వెల్ఫేర్అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొని దర్గా రొట్టెల పండగకు విచ్చేసిన భక్తు లకు ప్రాథమిక వైద్య సేవలు అందించారన్నారు. దానికి గుర్తుగా వారిని ప్రోత్సహిస్తూ ఈరోజురెడ్ క్రాస్ వీళ్లని, అభినందన ప్రశంసా పత్రమును అందజేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో యూత్ రెడ్ క్రాస్ చేసే సేవాకార్యక్రమాల్లో వీరిసేవలనుఉపయోగించుకుంటామని తెలిపారు.పీ. హెచ్.పీ అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, ఆర్.ఎం.పి అధ్యక్ష, కార్యదర్శులు కోలా రవీంద్ర బాబు, ఎం.రోజారాణి సభ్యులకు,శ్రీకృష్ణ చైతన్య, డీకేడబ్ల్యూ కళాశాల విద్యార్థులకు ప్రశంసాపత్రాలుఅందజేశారు.ఈ కార్యక్రమంలో స్పాస్టిక్ సెంటర్ కన్వీనర్ నల్లబోలు బలరామయ్య నాయుడు,ఏవో చంద్రశేఖర రావు,రెడ్ క్రాస్ కన్వీనర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

న్యూరో కేర్ యాప్‌ను ప్రారంభించిన డాక్టర్ బింధుమీనన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మైగ్రేన్ తో బాధపడే రోగులకు న్యూరో కేర్ యాప్ ఎంతో ఉపయోగకరమని, ఆ యాప్ రోగులను నిత్యం పర్యవేక్షిస్తూ వారి యొక్క ఆరోగ్య సమాచారాన్ని సంభందిత వైద్యులకు చేరేవేస్తుందని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ బింధు మీనన్ వెల్లడించారు. ప్రపంచ మెదడు దినోత్సవం సందర్భంగా నెల్లూరు అపోలో హాస్పిటల్ లో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్యతో కలిసి బింధు మీనన్ న్యూరో కేర్ యాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బింధు మీనన్ మాట్లాడుతూ ప్రపంచ మెడదు దినోత్సవంలో భాగంగా ఈ ఏడాది మెదడు ఆరోగ్యం మరియు నరాల సంభందిత రుగ్మతల నివారణ అనే థీమ్ తో వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ న్యూరాలజీతో కలిసి మెదడు, నరాల రుగ్మతల గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా వివేకానంద ఎడ్యుకేషన్ సొసైటీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (%ఎజుూ‰%) పరిశోధన బృందంతో కలిసి న్యూరోకేర్ యాప్ ను రూపొందించామన్నారు. మైగ్రేన్ రోగులు, న్యూరాలజీ వైద్యుల మధ్య కమ్యూనికేషన్ ను ఈ మొబైల్ యాప్ పెంపొందిస్తుందని డాక్టర్ బింధు మీనన్ తెలియజేశారు. మైగ్రేన్ రోగులు ఈ యాప్ లో బటన్ నొక్కడం ద్వారా వారి పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు వైద్యులకు తెలిస్తుందని దానికి అనుగుణంగా వైద్యులు అప్రమత్తమయ్యి, వారికి సరైన వైద్యం సకాలంలో అందించగలుగుతారని పేర్కొన్నారు. అంతే కాకుండా రోగికి ప్రతీ రోజూ వారి దిన చర్యను తెలియజేయడమే కాకుండా చిట్కాలను కూడా తెలియజేస్తుందన్నారు. మైగ్రేన్ బాధితుల జీవితాలను మెరుగుపరచడమే న్యూరో కేర్ యాప్ యొక్క లక్ష్యమని డాక్టర్ బింధు మీనన్ మీడియాకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో న్యూరో ఫిజీషియన్లు డాక్టర్ రశ్మి, డాక్టర్ శివ తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించండి - అదనపు కమిషనర్ శర్మద

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యలపరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాల యంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈసందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆక్రమణలు,అనధికార కట్టడములు, కాలువల పూడికలు, ఆస్తిపన్నులకు సంభందించిన అంశాలపై ప్రజల నుంచి అందుకున్న సమస్యలకు సత్వరమే పరిష్కారంఅందించాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు.గృహాలలో సెప్టిక్ ట్యాంకులను3 సంవత్సరాలకు ఒకసారిశుభ్రం చేసుకునేలా ప్రజలలో అవగాహన కల్పించేందుకు స్థానిక ఆమెనిటీ కార్యదర్శులు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటుతో పాటుఇంటింటి ప్రచారంతో అవగాహనకల్పించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో రొట్టెల పండుగను ప్రతిష్టా త్మకంగా నిర్వహించి విజయవంతం చేసినందులకు నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు,సిబ్బందిని అదనపుకమిషనర్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. వర్షాకాలపు సమస్యలను అధిగమించేందుకు అవసరమైనఅన్నిముందస్తు చర్యలు తీసుకోవా లని,అండర్ బ్రిడ్జిలలో వర్షపు నీరు నిలవ కుండా తగుజాగ్రత్తలు వహిం చాలని సూచించారు. అన్ని డ్రైనుకాలువల్లో పూడిక తీత,సిల్ట్ తొలగింపు పనులను చేపట్టాలని సూచిం చారు. పెండింగులో ఉన్న ఫిర్యాదుల స్థితిగతులపై విభాగాల వారీగా సమీక్షించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండాఅన్నివిభాగాల అధి కారుల సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు.విభాగాలవారీగా ఇంజనీరింగ్ -06, టౌన్ ప్లానింగ్ - 08, పబ్లిక్ హెల్త్ -02 ,రెవెన్యూశాఖ -,01,ఆఫ్కాస్ -03 మొత్తం - 20 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలకసంస్థ ఇంజనీరింగ్ఎస్.ఈ సంపత్ కుమార్, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.